

2 లో

## విద్యుత్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 12 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 167

# ఏపిలో సర్పంచ్ లకే మళ్ళీ అధికారం..!

## - గ్రామ పంచాయతీ లతో సచివాలయాలు అనుసంధానానికి ప్రయత్నాలు చేస్తున్న కూటమి ప్రభుత్వం




అగ్ని న్యూస్,అమరావతీ : గ్రామ పంచాయతీలకు మళ్ళీ మంచిరోజులు రానున్నాయి. సర్పంచ్‌లకు మళ్లీ అధికారాలు అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లూ గ్రామ పంచాయతీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది. సచివాలయ వ్యవస్థను తీసుకురావడంతో గ్రామ పంచాయతీలు తీవ్ర గడ్డు పరిస్థితిని ఎదుర్కొన్నాయి. పంచాయతీలకు మంజూరైన 14, 15 ఆర్థిక సంఘం నిధులను వైసీపీ సర్కారు ఇతర అవసరాలకు దారి మళ్లించేది. దీంతో పాలక వర్గాలు ఉత్సవవిగ్రహాల్లా మారాయి. అయితే, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థకు మళ్లీ పూర్వవైభవం తీసుకురావాలని యోచిస్తోంది.సచివాలయాలను గ్రామ పంచాయతీ లతో అనుసంధానం చేసేలా అడుగులు వేస్తోంది. సర్పంచ్‌లకే పూర్తి అధికారాలు అప్పగించాలని భావిస్తోంది. జిల్లాలో 30 మండలాల పరిధిలో 912 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో 647 సచివాలయాలు ఉన్నాయి. కార్పోరేషన్, మున్సిపాల్టీల పరిధిలో మరో 75 సచివాలయాలు (ఇచ్ఛాపురం-10, పలాస-16, ఆమదాలవలస-11, శ్రీకాకుళం-38) ఉన్నాయి. అయితే, ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా గ్రామ పంచాయతీలకు వెళ్లకుండా సచివాలయాలకు పరుగులు తీస్తున్నారు.సచివాలయాల నిర్వహణ బాధ్యత గ్రామపంచాయతీలకు ఉన్నా అందులో పనిచేసే ఉద్యోగులు వారి పరిధిలో లేకుండా పోయారు.వాటి పర్యవేక్షణను రెవెన్యూ శాఖకు అప్పగించింది గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం. కనీసం పంచాయతీ సాధారణ నిధులు ఖర్చు చేయడానికి కూడా అభ్యంతరాలు తెలిపింది.తమకు హక్కులు కల్పించాలని సర్పంచ్‌లు పలుమార్లు వైసీపీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పాలకులు పట్టించుకోలేదు. దీంతో అటు సర్పంచులు కాని ఇటు పంచాయతీ కార్యదర్శులుగాని ఏమీ చేయలేకపోయారు.నిధుల ఖర్చు విషయంలో జగన్ సర్కారు కట్టడి చేయడంతో పంచాయతీల్లో కనీస వసతులు సమకూర్చడానికి ఆపసోపాలు పడ్డారు. కొన్ని పంచాయతీల్లో పారిశుధ్య కార్మికులకు వేతనాలను సకాలంలో చెల్లించ లేకయారు. చిన్నచిన్న మరమ్మతు పనులకు బిల్లులు ఇవ్వలేని నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఆదాయం ఉన్న పంచాయతీలదీ ఇదే పరిస్థితి. ఈ నేపథ్యంలో పంచాయతీ వ్యవస్థకు గత వైభవం తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు చేపడుతున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి అధికారులతో వరుసగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. సచివాలయ ఉద్యోగులనుపంచాయతీలకు అనుసంధానం చేసేందుకు కూటమి ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది.సర్పంచ్‌లకు అధికారం అప్పగించడం ద్వారా గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజలకు సత్వర సేవలు అందుబాటు లోకి తెచ్చేలా అడుగులు వేస్తోంది.

## రేషన్ బియ్యం అక్రమ తరలింపులో ఐదుగురు ఐపీఎస్ ల పాత్ర

### - పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల




అగ్ని న్యూస్, విజయవాడ: రేషన్ బియ్యం అక్రమ తరలింపులో ఐదుగురు ఐపీఎస్ ల పాత్ర ఉందని ఏపీ పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాకినాడలో 43,249 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం సీజ్ చేశామని తెలిపారు. పేదలకు అందాల్సిన బియ్యాన్ని పక్కదోవ పట్టించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.రైతులకు ఇవ్వాల్సిన రూ.600 కోట్లు త్వరలో చెల్లిస్తామన్నారు. ధరల స్థిరీకరణ పై రిటైల్ వర్తకులతో మంత్రి సమీక్షించారు.నిత్యావసర సరకులను రాయితీపై అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రజలకు రైతు బజార్లలో రాయితీపై నాణ్యమైన బియ్యం, కందిపప్పు పంపిణీ ప్రారంభించింది. విజయవాడ ఏపీఐఐసీ కాలనీలోని రైతు బజార్లో తొలి కౌంటర్ ను మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, పౌరసరఫరాలశాఖ, కృష్ణా జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలతో సామాన్యులకు నిత్యావసర సరకులనురాయితీపై అందిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నా ప్రజల కష్టాలు తీర్చేందుకు పలు చర్యలు 2 లో

## దరఖాస్తు చేసుకున్న 3 రోజులలో కౌలు కార్డు మంజూరు చేయాలి

### - కౌలు రైతుల గుర్తింపు కార్డులపై సిబ్బందికి అవగాహన కార్యక్రమం





అగ్ని న్యూస్,మార్కాపురం: మండల తహశీల్దార్ ఆఫీస్ నందు సబ్ కలెక్టర్ రాహుల్ మీనా అధ్యక్షతన రెవెన్యూ, వ్యవసాయ సిబ్బందికి కౌలు రైతులను గుర్తించడం, వారికి కౌలు కార్డులు మంజూరు చేయడం గురించి గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాల రైతులతో సమావేశం ఏర్పాటు చేసి కౌలు రైతులను గుర్తించి, వారి ద్వారా దరఖాస్తులు స్వీకరించాలని తెలియజేసారు. దరఖాస్తు చేసుకున్న 3 రోజులలో కౌలు కార్డు

2 లో

## విద్యుత్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

అగ్ని న్యూస్,మార్కాపురం:మార్కాపురం టౌన్ సెక్షన్ నందు విద్యుత్ విజిలెన్స్ ఈఈ కట్ట వెంకటేశ్వర్లు, ఆపరేషన్ ఈఈ పి.వి. నాగేశ్వరరావు, విజిలెన్స్ సిఐ బి.టి. నాయక్ ఆధ్వర్యంలో గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మార్కాపురం డివిజన్లో సిబ్బంది 39 బృందాలుగా ఏర్పడి మొత్తం 1638 సర్వీసులు మార్కాపురం టౌన్ లో తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో అత్యధిక లోడు వాడుతున్న సర్వీసులు గాను మాల్ ప్రాక్టీస్ కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు మొత్తము 125 కేసులకు గాను అపరాధ రుసుము 3,47,000 రూపాయలు జరిమానా విధించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలియజేశారు.ఈ దాడుల్లో మార్కాపురం డిఈఈ ఎస్. సియ్యా నాయక్, గిద్దలూరు సబ్ డివిజన్ డిఈఈ శేషగిరిరావు, విద్యుత్ విజిలెన్స్ డిఈ శ్రీనివాసరావు, మార్కాపురం డివిజన్ ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.అదే విధంగా పి వి నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మార్కాపురం వారు మాట్లాడుతూ విద్యుత్ చోర్యం చట్టరీత్యా నేరమని విద్యుత్ సౌర్యం చేసే వారి పై దాడులు నిర్వహించి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## రేషన్ బియ్యం అక్రమ తరలింపులో ఐదుగురు ఐపీఎస్ ల పాత్ర

మొదటి పేజీ తరువాయి

తీసుకుంటున్నట్లు చెప్పారు. హెూల్ సేల్ దుకాణదారులు, రిటైల్ వర్తకులు సైతం 160 రూపాయలకే నాణ్యమైన కిలో కందిపప్పు, తక్కువ ధరకే బియ్యం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాబోయే రోజుల్లో పంచదార సహా పలు చిరు ధాన్యాలనూ రైతు బజార్ల ద్వారా రాయితీపై పంపిణీ చేస్తామని తెలిపారు. ఒక్కొక్కరికి కిలో కందిపప్పు, 5 కిలోల బియ్యం చొప్పున అందిస్తామని, ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

## దరఖాస్తు చేసుకున్న 3 రోజులలో కౌలు కార్డు మంజూరు చేయాలి

మొదటి పేజీ తరువాయి

మంజూరు చేయాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.డీ.ఏ బాలాజీ నాయక్ మాట్లాడుతూ పంట రుణాలు, ఈ- పంట నమోదు, అన్నదాత సుఖీభవ, పంట నష్టపరిహారం, పంటల భీమా పంట కొనుగోలు, రాయితీపై వ్యవసాయ పరికరాలు కౌలు రైతులకు సైతం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు,డీ.టీ శ్రీనివాసులు, మండలంలోని వీ.ఆర్.ఓ లు, వీ.ఏ.ఏ లు పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర,
మార్కాపురం

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆరోగ్య ఆర్థిక ఇబ్బందుల వారికి సహాయం



అగ్ని న్యూస్,మార్కాపురం: వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు రవిచంద్రన్ పెళ్లి రోజు సందర్భంగా గురువారం స్థానిక ఇండోర్ స్టేడియం లోని యోగా క్లాస్ నందు ఆరోగ్యపరంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి నెల వారి పెన్షన్ లాగా నెల వారి అవసరాల నిమిత్తం జూలై నుండి ప్రతి నెల మందులు, నిత్యావసరాల నిమిత్తం 2000 రూపాయలు అందజేశారు. అందులో భాగంగా ఆచారి కుటుంబానికి గురువారం మొదటి నెల 2000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ ప్రెసిడెంట్ గార్లపాటి రామకృష్ణారావు, గౌరవాధ్యక్షులు సముద్రాల రమేష్ కుమార్,సెక్రెటరీ బచ్చు ప్రభాకర్ రావు ట్రెజరర్ పాధర్తి హరిబాబు,సీనియర్ వాసవి నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## చిన్నారి వాసంతి అత్యాచార నిందితులను ఎన్ కౌంటర్ చేయాలి



అగ్ని న్యూస్, మార్కాపురం: 8 సంవత్సరాల చిన్నారి వాల్మీకి వాసంతిని ఘోరంగా అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనను ప్రకాశం జిల్లా వాల్మీకి మహర్షి ఉత్సవ సంఘం మార్కాపురం సభ్యులు ఖండిస్తూ నిందితులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని ఎన్ కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామం కు చెందిన వాసంతి ఆడుకుంటుండగా ముగ్గురు వ్యక్తులు మాయమాటలు చెప్పి తీసుకొని వెళ్లి కిరాతకంగా అత్యాచారం చేసి కాలువలో పడవేసి చంపివేయడం అమానుషం అని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకొని ఎన్కౌంటర్ చేయాలని ఒక ప్రకటనలో తెలియజేస్తూ అలా లేని ఎడల రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలియజేస్తూ ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులు భూపని కాశయ్య, నల్లబోతుల కొండయ్య, నల్లబోతుల అచ్చయ్య, భోగం కాటంరాజు, గురుబ్రహ్మం నల్లబోతుల శేఖర్, పట్టణ వాల్మీకులు హాజరై బాధితులకు సంఘీభావం తెలియజేశారు. రాష్ట్రంలో వాల్మీకులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



# స్కంద షష్టి సందర్భంగా శ్రీ సుబ్రమణ్య స్వామికి ప్రత్యేక పూజలు

అగ్ని న్యూస్,మార్కాపురం: స్కంద షష్టి సందర్భంగా శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి వారి ఆలయంలో వెలసిన శ్రీ పంచముఖ సుబ్రమణ్య స్వామి వారికి ఆలయ అర్చకులు వేలూరి ఆంజనేయ శర్మ అభిషేకం, పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఈదుల చెన్నకేశవ రెడ్డి, ఆలయ చైర్మన్ వాలిచెర్ల కేశవ శర్మ , పాలక మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది వాసు, శ్రీను, శ్రీధర్, భక్తులు పాల్గొన్నారు. పూజ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు.




# వ్యాస భగవానుడు శ్రీమహావిష్ణువు అంశనే







అగ్ని న్యూస్,మార్కాపురం: గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా మార్కాపురం శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం నెహ్రూ బజార్ నందు సప్తాహ ప్రవచనములలో భాగముగా 7వ రోజు చివరి రోజు సాయి ఉపాసకులు రాష్ట్ర వ్యాప్తంగా సాయి తత్వ ప్రచారకులు సాయి దాసు శ్రీశైలం సాయి స్తవన మంజరిని పఠించి గురు పౌర్ణమి పర్వదినం విశిష్టత ను వివరించారు. శ్రీ మహా విష్ణువు అంశ గా జన్మించిన వ్యాస భగవానుడు జన్మించిన రోజు వ్యాస పౌర్ణమి అని జగత్ గురువులు అయిన వేద వ్యాసుడు జన్మించిన రోజు గురువులను పూజించడం గురు సంప్రదాయ మని బాబా భక్తులకు పరోక్షంగా గురు పౌర్ణమి రోజు గురువును పూజించమని సూచించారని,బాబా భక్తులు అందరూ గురు పౌర్ణమి పర్వదినం న బాబా ను పూజించాలని, అలాగే అందరూ వారి వారి గురువులను పూజించడం సంప్రదాయ మని తెలిపినారు. సప్తాహ ప్రవచనముల ముగింపు తదుపరి సాయి బాబా జీవిత చరిత్ర అఖండ పారాయణం ప్రారంభించినారు. గురు వారం ఉదయం 6 గంటల నుండి వచ్చే గురువారం ఉదయం 6 గంటల వరకు వారం రోజు లు రాత్రింబవళ్ళు 24 గంటలు గ్రూపు ల వారీగా అఖండ పారాయణం ప్రారంభించినారు. మందిర ప్రెసిడెంట్ పేరం సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ రామడుగు గోపి, కోశాధికారి నాగరాజు,జాయింట్ సెక్రటరీ, చల్లా పవన్,కరీం కమిటీ సభ్యులు కృష్ణ మోహన్, గోపిశెట్టీ కొండయ్య, గూటూరి రంగా ప్రసాద్, పిచ్చి రావు,సూరే నాగేశ్వర రావు, విజయ్, సాయిబాబా, మధు, మస్తాన్ రావు, రామారావు, బాలాజీ, మహిళా సంఘ్ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

# ప్రకృతి వ్యవసాయం, ఎరువుల వినియోగంపై రైతులకు శిక్షణా కార్యక్రమము



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలం లోని కొండేపల్లి రైతు సేవా కేంద్రంలో ఒంగోలు జిల్లా వనరుల కేంద్రం వారు రైతులకు ఆత్మ 2024-25 ఫార్మర్ ఓరియంటెడ్ యాక్టివిటీ కింద ప్రకృతి వ్యవసాయం, భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం గురించిన అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వి. శేషమ్మ పాల్గొని ప్రస్తుతం రైతులు ఎరువులు, పురుగు మందులు విచక్షణా రహితంగా వాడడం వలన నేల, గాలి, నీటి కాలుష్యంతో పాటు సాగు ఖర్చులు పెరిగి రైతుకు నికర ఆదాయం తగ్గిపోయిందని తెలిపారు. కావున ప్రస్తుత పరిస్థితులపై రైతులు అవగాహన కలిగియుండి రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించి సిఫారసు మేరకు మాత్రమే వినియోగించాలని తెలిపారు. సేంద్రియ ఎరువులు,జీవన ఎరువులు జీవ శిలీంద్ర నాశినులు , వేప కషాయం లేదా వేప నూనె లాంటి ప్రకృతి వనరులను వినియోగించడం తో పాటు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకోవాలని తెలిపారు. భూసార పరీక్షా కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు సుచరిత మట్టి నమూనా తీసే విధానము,మట్టి పరీక్షా ఫలితాలను అనుసరించిఎరువుల వాడకం, సమస్యాత్మక భూముల యాజమాన్యం గురించి వివరించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రకృతి వ్యవసాయంలో పంటలు పండించుటకు వాడే జీవామృతాలు, కాషాయాలు గురించి వివరించారు. మండల వ్యవసాయఅధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం మరియు భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం గురించి తెలుగులో ప్రచురించిన కరదీపికలను రైతులకు అందజేశారు. అలాగే కొండేపల్లి గ్రామంలోని యం పి యు పి స్కూల్ లో మట్టి నమూనాలను ఎలా సేకరించే విధానం ,మట్టి పరీక్షా ఫలితాలని బట్టి ఎరువులవాడకం చెయ్యాలి అని స్కూల్ లో ఉన్న 6,7,8 తరగతుల పిల్లలకు పొలాలలో చూపించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారులు ఏ శైలజారాణి, వి ఏ ఏ హైమావతి, రైతులు పాల్గొన్నారు.



# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ముత్తుముల కృష్ణ కిషోర్

అగ్ని న్యూస్, గిద్దలూరు: పట్టణానికి చెందిన కీ. శే సాగనబోయిన రాములు 9వ వర్ధంతి సందర్భంగా, వారి కుమారులు సాగనబోయిన రమేష్, చిన్న రోషయ్య కుటుంబ సభ్యులు పట్టణంలోని సాయిబాబా మందిరంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరులు ముత్తుముల కృష్ణ కిషోర్ ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించిన అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారికి రాములు కుటుంబ సభ్యులు పూలమాల శాలువా వేసి ఘణంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాలుగుళ్ళ ప్రతాప్ రెడ్డి, కాపు నాయకులు దుత్తా బాల ఈశ్వరయ్య, జేవి నారాయణ, పగడాల శ్రీనివాసులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ప్రతి ఒక్క కౌలు రైతుకి తప్పనిసరిగా కౌలు కార్డులు ఇవ్వాలి





అగ్ని న్యూస్,కొమరోలు: మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో కౌలు కార్డులు జారీ చేయుట మీద తహసీల్దార్,మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో రెవిన్యూ, వ్యవసాయ సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేసి విధి విధానలను తెలిపారు.కొమరోలు తహసీల్దార్ ఎన్.మల్లికార్జున నాయుడు మాట్లాడుతూ సి సి ఆర్ సి చట్టం ప్రకారం మండలం లోని ప్రతి ఒక్క కౌలు రైతుకి తప్పనిసరిగా కౌలు కార్డులు ఇవ్వాలని సూచించారు.గిద్దలూరు మండలానికి 950 సి సి ఆర్ సి కార్డులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ వారు ఆదేశాలు జారిచేశారని తెలిపారు. దీనికి సంబందించి గ్రామాల లో గ్రామ సభలు ఏర్పాటు చేసి కౌలు కార్డులు ఇవ్వాలని సూచించారు. సి సి ఆర్ సి కార్డు కాలపరిమితి 11 నెలలు మాత్రమే అని, దాని వలన భూ యజమానుల కి ఎటువంటి ఇబ్బంది ఉండదని కౌలు దారులకు పంట మీద మాత్రం హక్కు ఉంటుంది కానీ భూమి మీద ఎటువంటి హక్కు ఉండదు అని తెలిపారు. కావున భూ యజమానులు కౌలు కి ఇవ్వడం లో ఎటువంటి అనుమానాలు చెందవద్దని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి, కొమరోలు కె. రాజశ్రీ మాట్లాడుతూ కౌలు కార్డులు తీసుకున్న రైతులు స్వంత భూమి గల రైతులతో పాటు ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని రకాల పథకాలకి అర్హులని తెలిపారు. ముఖ్యంగా పంట నమోదు, పంటల భీమా, పంట నష్ట పరిహారం, కౌలు రుణాలు, ధాన్యం అమ్మకాలు, విత్తనాలు కొనుగోలు మొదలైనవి అన్ని పొందవచ్చునని తెలిపారు. కౌలు కి పొలాలు చేసుకొనే రైతులు భూ యజమాని ఆధార్ కార్డు, పట్టాదారు పాసుబుక్, కౌలు అగ్రిమెంట్,కౌలు దారు ఆధార్ కార్డు, ఫోటో, ఫోన్ నెంబర్ తీసుకొని గ్రామ రెవిన్యూ అధికారి లేదా గ్రామ వ్యవసాయ సిబ్బంది ని కలిసి కౌలు కార్డు పొందవచ్చును అని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ సహాయకులు పాల్గొన్నారు.

## పొదిలికొండ పల్లెలో నేను బడికి పోతా కార్యక్రమం




అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లెలో గురువారం నేను బడికి పోతా కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.రామ సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక పాఠశాల, పొదిలికొండ పల్లె ప్రధానోపాధ్యాయులు యస్. రమేష్ బాబు ఉపాధ్యాయ బృందం పాల్గొని ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ మొర్రి.పిచ్చయ్య ఆధ్వర్యంలో నినాదాలు చేసి ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ర్యాలీ నిర్వహించి బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరాలని, పిల్లలు ఉండాల్సింది పనిలో కాదు– బడిలో అని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. బడి మానేసిన విద్యార్థులను పాఠశాలలో తిరిగి చేర్పుకోవడానికి తగుచర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు

.

**ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:**

## ఐవైయమ్ ఆధ్వర్యంలో ఆదర్శ యువత- ఆదర్శ సమాజం పోస్టర్ ఆవిష్కరణ





అగ్ని న్యూస్, మార్కాపురం: ఐడియల్ యూత్ మూవెమెంట్(ఐవైయమ్) మార్కాపురం శాఖ ఆధ్వర్యంలో ఈనెల 5 నుండి 14 వరకు ఆదర్శ యువత ఆదర్శ సమాజం అనే నినాదంతో నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త ఉద్యమ పోస్టర్ ఆవిష్కరణ స్థానిక ఇస్లామిక్ లైబ్రరీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐవైయమ్ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు ఇస్మాయిల్ మాట్లాడుతూ మన భారతదేశంలోని యువత 60 శాతం పైగా ఉన్నారని సమాజ సంస్కరణలో ముందు ఉండాల్సిన యువత నేడు వ్యసనాలకి బానిసలుగా మారుతున్నారని చెడు మార్గాలకు పోయి నేరాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఐవైయం సమాజంలో శాంతి సౌభ్రాతృత్వాలను పెంపొందించడానికి అలాగే యువకులలో మంచి అలవాట్లు పెంచి సమాజ సమగ్రతను కాపాడే పౌరులుగా తయారు చేయడం సంస్థ లక్ష్యమని ఆయన అభిప్రాయపడ్డారు.రాష్ట్ర వ్యాప్తంగా ఆదర్శ యువత– ఆదర్శ సమాజం నినాదంతో పది రోజుల కార్యక్రమాలలో యువకుల్లో నైతిక విలువలు పెంపొందించే దిశగా ఆధ్యాత్మికత,సామాజిక సేవా కార్యక్రమాలు,యూత్ మీట్స్ నిర్వహిస్తున్నామని అన్నారు.కావున యువకులందరూ ఈ కార్యక్రమాలలో ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జేఐహెచ్ జిల్లా అధ్యక్షుల అష్రఫ్ అలీ, జేఐహెచ్ పట్టణ అధ్యక్షులు సికిందర్, ఐవైయమ్ పట్టణ అధ్యక్షులు తలహా, ఐవైయమ్ కార్యకర్తలు రసూల్, మాబు, ఖాధర్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల తల్లిదండ్రుల ఔదార్యంతో పాఠశాలకు బీరువా బహుకరణ



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న దివ్యాంగుల విద్యార్థులు వారి తల్లిదండ్రులు సహకారంతో పాఠశాలకు సుమారు రూ. 10000 విలువ చేసే ఇనుప బీరువాను బహుకరించారు. గురువారం నాడు పాఠశాలలో జరిగిన దివ్యాంగుల విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి ప్రధానోపాధ్యాయులు వారు వేముల పిచ్చి రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి అయిన పి ఆంజనేయులు మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ట్యాబులు, పరికరాలు , ఇతర వస్తువులు దాచుకోడానికి తల్లిదండ్రులు ఎంతో మంచి మనస్సుతో ఇస్తున్న బీరువా ఎంతో ఉపయోగ పడుతుందని వారిని కొనియాడారు. వీరికి చదువు చెప్పే టీచర్లతో పాటు ఉపకార వేతనాలు, ఎస్కార్ట్, రవాణా అలివెన్సులు వివిధ రకాల పథకాలు గురించి యం ఈ ఓ వివరించడం జరిగింది. అమ్మకు వందనం లాంటి పథకాలకు హాజరు మినహాయింపు కూడా వీరికి ఉంటుందని యం ఈ ఓ తెలిపారు.అలానే మండల విద్యాశాఖ అధికారి 2 మల్లు నాయక్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలలో ఈ విద్యార్థులకు మినహాయింపు ఉంటుందని వివరించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుల వారు మాట్లాడుతూ ఆరు సంవత్సరాల నుండి 14 సంవత్సరాలు లోపు ఉన్న విద్యార్థిని విద్యార్థులందరూ పాఠశాలలో ఉండాలని అలానే మిగిలిన విద్యార్థులతో పాటు దివ్యాంగ విద్యార్థులు కూడా సమానంగా చదువుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఎడ్యుకేటర్ షేక్ సాదిక్ ఉపాధ్యాయులు నాగరాణి , శేష రావు, నందగోపాల్, యోగా నాయక్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సీజన్ వ్యాధుల పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి




అగ్ని న్యూస్ ,గిద్దలూరు: మండలం లోని ముండ్ల పాడు లోగల బిసి బాలుర వసతి గృహంలోసీనియర్ మెడికల్ ఆఫీసర్ సంజీరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ షేక్.సుమయ ఆధ్వర్యంలో జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల పట్ల, అతిసార వ్యాధి, దోమల ద్వారా వచ్చు డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల బాలుర వసతి గృహంలో గల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్. సుమయ మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుతం సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకుంటూ పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మనం శుభ్రంగా ఉంటూ పరిసరాలను కుడా పరిశుభ్రంగా ఉంచుకోవాలనిఎలాంటి వ్యాధి లక్షణాలకు గురి అయిన వెంటనే వైద్యం చేయించుకోవాలని ముఖ్యంగా దోమలపై అప్రమత్తంగా ఉండాలని ప్రస్తుతం ముఖ్యంగా అతిసారా వ్యాధి పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలని శుభ్రమైన సురక్షితమైన నీటిని తాగాలని వ్యాధుల నివారణకు జాగ్రత్తలు పరిశుభ్రత ఏకైక మార్గమని అన్నారు. కాబట్టి విద్యార్థులు పరిశుభ్రంగా ఉంటూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన ఓ .ఆర్.ఎస్, జింక్, విటమిన్ సంబంధించిన మాత్రలు,ఇతర వ్యాధులకు సంబందించిన మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనంతరం వసతి గృహంలోని విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సిబ్బంది వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.డబ్ల్యు.ఓ బి అంజిరెడ్డి, ఆరోగ్య కేంద్రం సి. హెచ్ .ఓ బాలయ్య, మెయిన్ హెల్త్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు ఉమెన్ హెల్త్ అసిస్టెంట్ రాణమ్మ,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాలువల పూడిక తీపించిన నగర కమీషనర్



- దుర్గందం, దుర్వసనతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఉరట

అగ్ని న్యూస్,పొదిలి: పట్టణంలోని వాసవి నగర్, మాయాబజార్, ఆంద్రబ్యాంక్, అమ్మవారిశాల వీదులలో కాలువలలో మురుగు పెరుకుపొయి నీళ్ళు పోక తీవ్రమైన దుర్గందం తో ఇబ్బంది పడుతున్నామని ఆయా వీదుల ప్రజలు కమీషనర్ దృష్టికి తేవడంతో కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డి వెంటనే స్పందించి అసలు సమస్య ఎక్కడ ఉందని అన్వేషణ ప్రారంభించగా దర్శి రౌడ్ లోని ప్రదాన కాలువ ఆక్రమణకు గురై మురుగు నిలిచి పొవడంతో సమస్యను గ్రహించి దర్శి రొడ్డులొని ఎస్ఎస్ఆర్ అపార్టుమెంట్స్ ఎదురుగా ఉన్న చిల్లచెట్లను తొలగించి కాలువ పూడిక తీయడంతో మురుగునీరు ప్రవాహం కదిలింది. దీంతో పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. పట్టణంలో తీవ్రంగా దొమల బెడద ఎక్కువుగా ఉందని అసలే సిజనల్ వ్యాదుల సమయమని దొమల నియంత్రణకు చర్యలు తీసుకొవాలని ప్రజలు కొరారు. ఈ కార్యక్రమంలో నగరపంచాయితీ కమీషనర్ తో పాటు శానిటరి ఇన్స్పెక్టరు మారుతిరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




... Enter to Learn – Leave to Serve ...
ANDHRA KESARI VIDYA KENDRAM
AKVK
Junior, Degree & P.G. College
PRIVATE COLLEGE
క్రమశిక్షణాయుతమైన విద్యకు ఖచ్చితమైన భరోసా...
Anjaiah Road, Ongole, Prakasam Dist. A.P. 523 002
Cell : 833104 1187 833104 1188
ADMISSIONS OPEN 2024-2025
INTERMEDIATE
M.P.C C.E.C
Bi.P.C H.E.C
M.E.C M.L.T
DEGREE COURSES
B.Sc B.C.A
B.Com B.A
PG COURSES
M.Sc
M.Com




# ఏపీలో 19 మంది ఐఏఎస్ ఇద్దరు ఐపీఎస్ అధికారుల బదిలీలు


అగ్ని న్యూస్, అమరావతి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 19 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరితో పాటు ఇద్దరు ఐపీఎస్ అధికారులు కూడా బదిలీ అయ్యారు. విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా హరీశ్ కుమార్ గుప్తా, హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా కుమార్ విశ్వజిత్ నియమితుల య్యారు.జి.అనంతరాము- అటవీ, పర్యావరణ శాస్త్ర సాంకేతిక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా,ఆర్.పి. సిసోడియా- స్టాంపులు, రిజిస్ట్రేషన్లశాఖ కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చారు.జి.జయలక్ష్మి- సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్‌గా బాధ్యతలు అప్పగించారు.కాంతిలాల్ దండే- ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శిగా బదిలీ కాగా,సురేశ్ కుమార్- పెట్టుబడులు మౌలిక సదుపాయాల కార్యదర్శిగా,సురేశ్ కుమార్- గ్రామవార్డు సచివాలయం పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.జీఏడీ కార్యదర్శి గానూ సురేశ్‌కు అదనపు బాధ్యతలు కేటాయించారు.సౌరభ్ గౌర్- ఐటీశాఖ, ఆర్టీజీఎస్ కార్యదర్శిగా బాధ్యతలు,యువరాజ్- పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ కార్యదర్శిగా,హర్షవర్ధన్- మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు.పి.భాస్కర్- వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ కార్యదర్శిగా,పి.భాస్కర్- ఈడబ్ల్యూఎస్, జీఏడీ సర్వీసెస్ అదనపు బాధ్యతలు అప్పగించారు.కె.కన్నబాబు- సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శిగా,గిరిజన సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్‌గానూ బాధ్యతలు కేటాయించారు.వినయ్‌చంద్ - పర్యాటకశాఖ కార్యదర్శిగా బదిలీ కాగా, వివేక్ యాదవ్- యువజన సర్వీసులు, క్రీడలశాఖ కార్యదర్శిగా,సూర్యకుమారి- మహిళా, శిశుసంక్షేమం, దివ్యాంగుల సంక్షేమ కార్యదర్శిగా బదిలీ అయ్యారు.సి.శ్రీధర్- ఇండస్ట్రీస్ డైరెక్టర్‌గా బాధ్యతలు, జె.నివాస్- ఆర్థికశాఖ అదనపు కార్యదర్శిగా పోస్టింగ్,విజయరామరాజు- పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌గా పోస్టింగ్,హిమాంశు శుక్లా- సమాచార, పౌర సంబంధాలశాఖ డైరెక్టర్‌గా, ఢిల్లీరావు- వ్యవసాయశాఖ డైరెక్టర్‌గా పోస్టింగ్, వ్యవసాయశాఖ నుంచి హరికిరణ్‌ను బదిలీ చేశారు.గిరిజాశంకర్- ఆర్థికశాఖ నుంచి రిలీవ్ అయ్యారు..

# మంత్రులతో భేటీ అయిన ఎమ్మెల్యే ముత్తుముల



అగ్ని న్యూస్, గిద్దలూరు: రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తో రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా నియోజకవర్గం లో ఆయా శాఖల పరిధిలో నెలకొన్న సమస్యలను వివరించారు. త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని మంత్రులు హామీఇచ్చారు అని ఎమ్మెల్యే తెలిపారు

# వల్లభనేని వంశీ అరెస్ట్ కు రంగం సిద్ధం?




అగ్ని న్యూస్, అమరావతి: గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని నిందితుడిగా పేర్కొంటూ పోలీసులు న్యాయస్థానానికి నివేదిక ఇచ్చారు. ఆ నివేదికలో వంశీని 71 వ నిందితుడిగా పేర్కొనడం జరిగింది. అరెస్టుల భయంతో వైకాపా నాయకులంతా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. కొందరిని పోలీసులు అరెస్టు చేశారు. ఏ క్షణంలో అయినా మాజీ ఎమ్మెల్యే వంశీని పోలీసులు అరెస్టు చేసే అవకాశం ఉందని సమాచారం.



## సి. సి. ఆర్. సి కార్డ్స్ పై రెవిన్యూ అధికారులకు అవగాహన కార్యక్రమం




అగ్ని న్యూస్, దోర్నాల: మండల కేంద్రం దోర్నాల లోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం పంట సాగు హక్కు పత్రము (సి సి ఆర్ సి ) పై గ్రామ రెవెన్యూ అధికారులకు,గ్రామ వ్యవసాయ సహాయకులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ ఎస్. ఎం.హమ్మద్ మాట్లాడుతూ గ్రామ స్థాయి లో సి సి ఆర్ సి కార్డ్స్ గురించి రైతులకు అవగాహనా కల్పించి ఎస్. సి , ఎస్. టి , సన్న, చిన్న కారు రైతులను గుర్తించి సి సి ఆర్ సికార్డ్స్ ను మంజూరు చేయాలనీ చెప్పడము జరిగింది.అదేవిదంగా మండల వ్యవసాయ అధికారి డి . జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ కౌలు రైతులకు సి సి ఆర్ సి కార్డ్స్ వలన ఉపయోగాలు పంట రుణాలు, విత్తనాలు,పంటల భీమా పథకం, ఇన్పుట్ సబ్సిడీ , ఈ- పంట నమోదు కొరకు రైతులకు ఉపయోగం ఉంటుందని చెప్పడము జరిగింది. అదే విదంగా గ్రామ స్థాయి లో గ్రామ రెవిన్యూ అధికారులు , గ్రామ వ్యవసాయ సహాయకులు సి సి ఆర్ సి కార్డ్స్ పై గ్రామ సభలు నిర్వహించి అర్హులైన రైతులను గుర్తించి నిర్దేశించిన టార్గెట్స్ పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఆర్. ఐ. వెలిదండ నాగేశ్వరరావు,గ్రామ రెవిన్యూ అధికారులు గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉధ్యాన సహాయకులు పట్టుపరిశ్రమ సహాయకులు పాల్గొన్నారు.

## ఎస్.టి.యు సభ్యత్వ నమోదు కార్యక్రమం





అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: యస్ టి యు పుల్లలచెరువు మండల శాఖ ఆధ్వర్యంలో పుల్లలచెరువు మండలంలో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్టీయు అధ్యక్షుడు యం.పూర్ణయ్య మాట్లాడుతు వ్యవస్థకే ప్రమాదమైన 117 జీవోను వెంటనే రద్దు చేయాలని,పని సర్దుబాటు కింద ఉపాధ్యాయులను, ప్రాధమిక, ప్రాధమికోన్నత, ఉన్నత పాఠశాల లో వెంటనే సర్దుబాటు చేయా అని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలో విద్యా వాలంటీర్లను నియమించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలరు యం. లక్ష్మీ నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. దేశానాయక్, ఆర్థిక కమిటీ మెంబర్ పక్రునాయక్, సభ్యులు పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)